# GOVT. DEGREE COLLEGE
## SABBAVARAM
### ANAKAPALLI DIST.

## MARCH - 2023 NEWSLETTER







## WOMENS DAY CELEBRATIONS

**8th March 2023:** As part of the International Women's Day celebrations, Smt. Sarada Devi, Head of Art of Living, Visakhapatnam, addressed all of the students. She expressed the need to promote working areas that foster and encourage women to take up various positions in digital and health sectors. She also conveyed the importance of Yoga and meditation in handling stress and to maintain a healthy work life balance.

ABN ఆంధ్రజ్యోతి

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సబ్బవరం, మార్చి 7:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళా సాధికారిక, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సీతాలక్ష్మీ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ట్రైనర్ పి. శారదాదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడిని తట్టుకునేందుకు యోగాసనాలు, ధ్యానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్యఅతిథి శారదాదేవిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. శంకర్, సిబ్బంది బి. లక్ష్మీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

**సింహాద్రి ఇంజనీరింగ్ కళాశాల్లో..**

నారపాడు సింహాద్రి ఇంజనీరింగ్ కళాశాల్లో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ, త్రోబాల్, తదితర క్రీడలు, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జీవీవీ సత్యనారాయణ, రమేష్, భాస్కరరావు, వి. రామచంద్రరావు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



సబ్బవరం : శారదాదేవిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సీతాలక్ష్మీ

**మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి**

**అచ్యుతాపురం:** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అచ్యుతాపురం సర్పంచ్ కూండ్రపు విమల నాయుడు అన్నారు. ఏషియన్ పెయింట్స్, అంబుజ సిమెంట్ సంయుక్తంగా స్థానిక సచివాలయం వద్ద మంగళవారం ప్రపంచ నీటి దినోత్సవం, మహిళా దినోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కె. వెంకునాయుడు, దేశంశెట్టి శంకరరావు, కోన బుజ్జి, నర్మాల కుమార్, వెంకటరావు, అమ్మాజీ పాల్గొన్నారు.

**డైట్‌లో..**

**అనకాపల్లి టౌన్:** స్థానిక డైట్‌లో మంగళవారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న మహిళలకు చైర్మన్ దాడి రత్నాకర్ చిరుకానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా నరసింహం, డైట్ ఐసీసీ ప్రీసైడింగ్ ఆఫీసర్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**ఏఎంఏఎల్ కళాశాలలో..**

**కొత్తూరు:** స్థానిక ఏఎంఏఎల్ కళాశాల జాతీయ సేవా

Date: 08/03/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

# GOVT. DEGREE COLLEGE
## SABBAVARAM
### ANAKAPALLI DIST.





# AWARENESS ON CAREER GUIDANCE

**15th March 2023:** Career Guidance awareness program was conducted as part of the on-going curriculum. The students were informed about various sectors and potential employment opportunities available under each of them. The students actively participated and enquired about internships, work schedule, pay scale and career growth opportunities available to them.

# GOVT. DEGREE COLLEGE
## SABBAVARAM
### ANAKAPALLI DIST.



స్వామినాయుడుకు ఉత్తర్వులు అందిస్తున్న ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

సబ్బవరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ లెక్చరర్‌గా పని చేస్తున్న డాక్టర్ పి. స్వామినాయుడుకు ఏయూ డాక్టరేట్ లభించింది. వృక్షశాస్త్ర విభాగం సహాయ ఆచార్యుడు పి. బలరామస్వామి ఆధ్వర్యంలో 'ఎథ్నో బొటానికల్ స్టడీస్ ఇన్ ది షెడ్యూల్డ్ మండల్స్ ఆఫ్ విశాఖ డిస్ట్రిక్ట్స్' అంశంపై చేసిన పరిశోధనలకు డాక్టరేట్ ప్రకటించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి చేతుల మీదుగా ఆయన ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా స్వామినాయుడును ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## Mr.P.Swamy Naidu receives doctoratal degree

**18th March 2023:** Mr. P. Swamy Naidu, Lecturer in Botany, received his doctoral degree from Andhra University for his research on 'Ethnobotanical Studies in Scheduled Mandals of Visakha Dist'. The Principal, staff and students of Sabbavaram Degree College honored Dr. P. Swamy Naidu and applauded his achievements.

## World Sparrow Day

**20th March 2023:** World sparrow day is celebrated on 20th March to spread awareness on the importance of conserving sparrows by Eco Club. Mr. Govinda Rao, Lecturer in Commerce, is an avid bird lover. He emphasized the importance of sparrows, their friendliness and their capability to live in large groups. He brought to notice declining population of sparrows in urban areas and ways to conserve them.





# CSR TEAM VISIT BY VIZAG PORT TRUST

**24th March 2023:** The CSR team of Vizag Port Trust visited the campus on 24th March. The Team inquired about various developmental needs of the campus and promised to sponsor classroom furniture, computer systems and other infrastructure to the campus as part of their yearly CSR Initiative. The Principal and her team thanked the CSR Team for their charitable contributions.



# GOVT. DEGREE COLLEGE
## SABBAVARAM
### ANAKAPALLI DIST.

## JOB MELA ORGANIZED BY JKC
## 9 PLACED AT VYJAYANTHI LABS PVT. LTD

**27th March 2023:** 9 students out of 25 attended got placed into Vyjayanthi Labs Pvt Ltd. as part of the Job Mela organized by Jawahar Lal Nehru Knowledge Center. The Principal and faculty congratulated the students and the HR personnel of Vyjayanthi Labs Pvt Ltd.







### ఉద్యోగాలకు 9మంది ఎంపిక



ఎంపికైన వారితో ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి, కంపెనీల హెచ్ఆర్‌లు

సబ్బవరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. పరవాడకు చెందిన వై జయంతి ల్యాబ్స్ ఉద్యోగాల భర్తీకి బీఎస్సీ కెమిస్ట్రీ అభ్యర్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2020,2021,2022 విద్యా సంవత్సరాల్లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ అవకాశం కల్పించారు.క్యాంపస్ ఇంటర్వ్యూలకు 25 మంది హాజరు కాగా వారిలో 9 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీతాలక్ష్మి తెలిపారు. ఎంపికైన వారిని కంపెనీ హెచ్ఆర్‌లు పి. ప్రభాకర్ వర్మ, శ్రీసత్య సౌమ్య, జేకేసీ కోఆర్డినేటర్ బి. శంకర్ అభినందించారు.

### ఉద్యోగ మేళాలో 9 మంది ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, పరిశ్రమ ప్రతినిధులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం డిగ్రీ కళాశాలలోని జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. డిగ్రీ చివరి సంవత్సరం, ఇటీవల పూర్తి చేసిన వారికి శ్రీవైజయంతి ల్యాబ్స్(పరవాడ) సంస్థ ప్రతినిధులు ముఖాముఖి నిర్వహించారు. 25 మంది విద్యార్థులు హాజరుకాగా వీరి నుంచి 9 మందిని ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి తెలిపారు. కంపెనీ ప్రతినిధులు పి.ప్రభాకర్‌వర్మ, సత్య సౌమ్య మాధురి, జేకేసీ సమన్వయకర్త బి.శంకర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.